నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,10 మార్చి 2025
8 పేజీలు

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

## 6 మద్యం సీసాలు స్వాధీనం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రోహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ఆదివారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, శివా దేవుని చిక్కల గ్రామంలో బి.ప్రసాద్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈదాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి

# పేదలకు వరం

**- 90 మందికి రూ.65.54 లక్షల చెక్కులు పంపిణీ**

**- లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారథి అన్నారు. నూజివీడు పార్టీ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు రూ.65.54 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.

అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు.ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయనిధి ఆపద్భంధువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్ధిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవలుఅందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మొదటి విడతలో 161సేవలనువాట్సప్ ద్వారా అందించనున్నారన్నారు .ఈతొలి విడతలో సీఎంఆర్ఎఫ్, దేవాదాయ, విద్యుత్ శాఖ,ఆర్టీసీ,రెవెన్యూ,అన్నా క్యాంటీన్, మున్సిపల్ శాఖలలోని సేవలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు. నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన,అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని ఉపోద్ఘాటించారు

### పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి

# విద్య ఒక్కటే రాజమార్గం

**- ఎన్డీయే ప్రభుత్వం రాకతో ప్రతి ఒక్కరిలో చిగురిస్తున్న ఆశలు**

**- కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ,మంత్రి డా.నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి విద్య ఒక్కటే రాజ్యమార్గమని కేంద్ర,రాష్ట్ర మంత్రులు భూపతి రాజు శ్రీనివాస వర్మ,నిమ్మల రామానాయుడు,శాసన మండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా కళాశాలలో రూ.1 కోటి 40 లక్షల రూపాయలతో మూడు అదనపు తరగతి గదులు,మౌలిక వసతులకు కొరకు భూమి పూజలను,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లు కాలంలో ఏఒక్కపని చేయలేక పోయారని, అన్నిశాఖలు నిర్వీర్యం అయ్యాయన్నారు. ఇప్పుడు కేంద్రం నుండి వచ్చే నిధులు ప్రతి రూపాయికి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో మేలును చేస్తున్నాయన్నారు.రాష్ట్రానికి భారీ నిధులు,అనేక పెండింగు పనులకు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. కేంద్రఐటిశాఖమంత్రి శ్రీఅశ్విని వైష్ణవ్ దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)3కేంద్రాలు నెలకొల్పాలని నిర్ణయం తీసుకోవడంతో, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో ఒకటి నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించిగా కేంద్రం సుముఖం వ్యక్తం చేసిందని అన్నారు. రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ విద్యా, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టి,అందుకు అనుగుణంగా నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు.కేంద్రమంత్రి చొరవతో నిధులు ద్వారా కళాశాలకు మూడు అదనపు తరగతి గదులను,ఉన్న గదులకు పూర్తి మాలిక సదుపాయాలు కల్పించుటకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాలకొల్లు పట్టణ,పరిసర గ్రామాల బాలికలకు ఉన్నత చదువు కునుటకు ముందుచూపుతో ఆనాడు దాసరి నారాయణరావు మహిళా కళాశాలను స్థాపించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. శాసనమండలి సభ్యులు బొర్రాగోపిమూర్తి మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

- తరువాయి 2లో..

### 10 నుండి ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక



**- జిల్లా, డివిజన్,మండల కేంద్రాల్లో పిజిఆర్ఎస్ నిర్వహణ**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 10 నుండి ప్రతి సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా గత నెల రోజులుగా తాత్కాలికంగా నిలుపుదల చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- తరువాయి 2లో..

# పార్లమెంట్‌లో కొల్లేరు సమస్య

**- కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎంపీ పుట్టా మహేష్**





**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ :** కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వీలుగా ఈనెల 10 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో రూ.1కోటి వ్యయంతో 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏ సామర్థ్యం పెంచిన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఎంపీ మహేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ఇటీవలఎమ్మెల్యేలను తీసుకునివెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి కొల్లేరు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి సహకారం కోరటం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నుంచి కొల్లేరు ప్రాంత ప్రజలకు సానుకూల స్పందన లభించిందని, అలాగే సమస్య తీవ్రతను పార్లమెంట్ వేదికగాకేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకారం

- తరువాయి 2లో..

# నేటి నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ




**- పిజిఆర్ఎస్ మండల, డివిజనల్, మున్సిపల్,జిల్లా స్థాయిలో అమలు**

ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మున్సిపల్, జిల్లా స్థాయిలో

- తరువాయి 2లో..

# పేదల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత



## 15 మందికి రూ.18లక్షల 58 వేల చెక్కులు అందించిన ఎమ్మెల్యే చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:**పేదల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ,వారికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం వివిధ అనారోగ్య కారణలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి, చికిత్స పొందిన వారికి ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ దఫా 15 మందికి 18లక్షల 58వేల రూపాయల విలువైన చెక్కులను బాధితులకు, వారి బంధువులకు అందించిన ఎమ్మెల్యే చంటి వారికి భరోసా కల్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. దీనిలో భాగంగానే ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు దఫదఫాలుగా కోటీ 38లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్‌వోసీల ద్వారా అందించడం జరిగిందన్నారు. తక్షణసాయంగా అందించే ఆర్థిక భరోసాపేదలజీవితాల్లో నూతన వెలుగులు నింపుతోంద న్నారు. దీంతో అనేక మంది బాధితులు కూటమి ప్రభుత్వాధినేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఆరోగ్య బీమాతో ప్రతి పేదవానికి 25లక్షల రూపాయల ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపట్టనుందని తెలిపారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి మరో 45 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వారందరికీ కూడా త్వరలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యంత వేగవంతంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేందుకు సత్వర చర్యలు చేపడుతోన్న పార్టీ నాయకులను, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, దాకారపు రాజేశ్వరరావు, త్రిపర్ణ రాజేష్, మాకాల రమేష్, కడియాల విజయలక్ష్మి, చేకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను

# విజయవంతం చేయండి




## ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :**పిఠాపురం లోని చిత్రాడ గ్రామంలో ఈనెల 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని కైకలూరు నియోజకవర్గంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చన్నమళ్ళ చంద్రశేఖర్ హాజరై ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ 11 ఏళ్ల జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, ఇటీవలి సాధారణ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు నెలకొల్పడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పమే కారణమని ఆయన స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభ నుంచి జనసేన శ్రేణులకు పవన్ కళ్యాణ్ దశా దిశా నిర్దేశించనున్నట్లు తెలిపారు.. కైకలూరు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ఈ ఆవిర్భావ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని, పార్టీ కోసం మాత్రమే పని చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అందుకే ఈ పార్టీలో తాను చేరినట్లు తెలిపారు.కైకలూరు నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) మాట్లాడుతూ జనసేన పార్టీ ఉప ముఖ్యమంత్రి కి ఏ విధమైన తలంపులు లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసే నియోజకవర్గం ఏదైనా ఉందంటే, అది కైకలూరు నియోజకవర్గమని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశకార్యక్రమానికి కైకలూరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం

మొదటిపేజి తరువాయి

ఉండటం కేంద్ర నిధులు నిధుల ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళా కళాశాల అభివృద్ధికి ఆయన కృషితో నిధులు మంజూరు కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ సి.రవిశంకర్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు,పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు,యర్రంశెట్టి పద్మారావు,రావూరి సుధ,జక్కంపూడి కుమార్,కర్నేని గౌరునాయుడు,పీతల శ్రీనివాసు,బొప్పన హరికిషోర్, చినమిల్లి గణపతిరావు,బోనం నాని, అధ్యాపకులు, నాన్ టీచింగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాన్ని తిరిగి 9వ తేదీ నుండి యధావిధిగా ప్రారంభించడం జరుగుతుంద న్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు,డివిజన్ ,మండల ప్రధాన కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్, మండల కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజలు ఆయా కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పార్లమెంట్‌లో కొల్లేరు సమస్య

మొదటిపేజి తరువాయి

కోరనునట్లు ఎంపీ స్పష్టం చేశారు. దేశంలోనీ మహారాష్ట్ర, హర్యానా, హిమాచల్ ప్రదేశ్లో కుదించిన విధంగా కొల్లేరు ప్రాంతంలో కూడా కుదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. న్యాయపరమైన అడ్డంకులు అధికమించడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం కోరిందని ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజలకు తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎంపీ పుట్టా మహేష్ సహకారంతో దెందులూరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి తనంత కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

మొదటిపేజి తరువాయి

కూడా నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారులి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్, మున్సిపల్,జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోనిమండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలులేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతూ చర్యను వేగవంతం చేయండి అనే ప్రచారం స్వీకరించిందని డి బ్రహ్మేశ్వరి తెలిపారు. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయంప్రతి కళాశాల,జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య వక్తగా కళాశాల సోషల్ సైన్సెస్ విశ్రాంత విభాగాధిపతి డి బ్రహ్మేశ్వరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను, మహిళలు,బాలికలకు హక్కులు సమానత్వం సాధికారత మొదలైన విషయాలను ప్రస్తావించారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళ 2025, ఉత్తమ విద్యావేత్త ,ఉత్తమ విద్యార్థులను సన్మానించారు. యువజన సర్వీసుల శాఖ సీఈవో ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సశక్తీకరణ, వ్యావహారక అభివృద్ధిని ప్రోత్సహించే వివిధ కార్యక్రమాలను గురించి ప్రస్తావించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై కృషి చేస్తున్న కళాశాల యాజమాన్యం,అధ్యాపకులను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యతోపాటుగా ఇతర కార్యక్రమాలు,నాయకత్వ పాత్రలలో అగ్రస్థానంలో ఉన్న విద్యార్థినులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మర్సి మాట్లాడుతూ లింగ సమానత్వం అన్ని రంగాలలో మహిళలను శక్తివంతం చేయడంలో సార్వజనిక బాధ్యతను గురించి గుర్తు చేశారు. కళాశాల విమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ పద్మావతి, సెక్రెటరీ రాణి,ఇతర సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులను ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మరియ క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల,ఇతర అధ్యాపకులు అభినందించారు.

# పరివర్తన్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక దొండపాడు నందు ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం,పరివర్తన్ బదిరుల పాఠశాల సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిది విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్,జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారపాటి ప్రకాశ్ రావు పాల్గొనారు.ఈ సందర్భంగా బి.రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. ఐకరాజ్య సమితి 1975లో మార్చి 8న తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారింగా గుర్తించిందన్నారు. ప్రధానోపాధ్యాయులు గారపాటి ప్రకాశ్ రావు మాట్లాడుతూ మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారన్నారు. పాఠశాల సిబ్బంది జి.కోమలి ,ఇ.కనకమహాలక్ష్మిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన బిజెపి నేతలు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నిధులతో రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం రైల్వే బోర్డు సభ్యులు నడిపూడి పెద్దిరాజు, బిజెపి నేతలు పరిశీలించారు. స్టేషన్లోని మౌలిక సదుపాయాలు, నూతన భవనాల నిర్మాణం, టాయిలెట్స్ తదితర వాటిని పరిశీలించారు. స్టేషన్ అధికారులు జరుగుతున్న అభివృద్ధి పనుల తీరును వారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు (పివిఆర్),టౌన్ ప్రెసిడెంట్ రావూరి ప్రసాద్,రూరల్ మండల అధ్యక్షులు మెరుగుమువల దిలీప్ నాగ భాస్కర్, గుడాల ఈశ్వర్ చంద్ర, జిల్లా కార్యదర్శి, మునుకోటి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ కన్వీనర్ వెంకట,ప్రధాన కార్యదర్శి చిట్టినేడు బాల వెంకటేశులు ప్రతాప్,రవి కిరణ్, ప్రసాద్ రాజు,ఉదయ భాస్కర్, సూర్యనారాయణ, రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ వింజమూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంసి పాఠశాలలో ఉచిత సైకిళ్లు,కుట్టుమిషన్ల పంపిణీ





పెదవేగి, మేజర్ న్యూస్: మహిళలు నేటి సమాజంలో విద్యా, వైద్య,ఉద్యోగ, ఉపాధి, శాస్త్ర సాంకేతిక ,వ్యాపార రంగాలను అంది పుచ్చుకుని అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభా పాటవ నైపుణ్యత చాటుతున్నారని ఏలూరు విజన్ లైన్స్ క్లబ్,సెంట్రల్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు చుక్క అవినాష్ అన్నారు.

పెదవేగి ఎస్ ఎమ్ సి పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక ను పాఠశాల యజ మాన్యం లైన్స్ క్లబ్ ల ప్రతినిధులతో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. మహిళల అభివృద్ధికి ఎస్ ఎమ్ సి పాఠశాల కంప్యూటర్ ,టైలరింగ్ విభాగాలలో ఉచిత శిక్షణలు అందించి మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు మిషన్‌లు ఉచితంగా పంపిణీ చేసి ప్రముఖుల ప్రశంసలు అందుకుంటుందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైకిళ్ళు అందజేశారు. లైన్స్ ఇంటర్ నేషనల్ ఆద్వర్యంలో ఏలూరు విజన్ లైన్స్ క్లబ్,ఏలూరు సెంట్రల్ లైన్స్ క్లబ్ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో లైన్స్ ప్రతినిధులు ఎస్ ఎమ్ సి పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్‌లు చుక్కా అవినాష్ రాజు,చుక్కా పావని,జి కే తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 5,236 పెండింగ్ కేసుల పరిష్కారం

**- ఉమ్మడి ప.గో.జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీల్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్టేటివ్ జడ్జి జస్టిస్ డాక్టర్ కె.మన్మధరావు ఆదేశాల నుండి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 8వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు జిల్లా వ్యాప్తంగా 26 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని,5,236 పెండింగ్ కేసుల పరిష్కారం జరిగిందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీల్ కుమార్ వెల్లడించారు. వీటిలో ఏలూరులో 6 బెంచీలు,భీమవరం3,కొవ్వూరు 3,నరసాపురం 3,తణుకు 3, తాడేపల్లిగూడెం 3,పాలకొల్లు 1,నిడదవోలు 1, జంగారెడ్డిగూడెం 1, చింతలపూడి 1 ,భీమడోలు 1 చొప్పున బెంచిలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి పశ్చిమగో దావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) యం. సునీల్ కుమార్ ఆదివారం తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్ నందు జిల్లావ్యాప్తంగా కేసులను రాజీ చేయడం జరిగిందని,అందులో 5236 కేసులను పరిష్కారం చేయడం జరిగిందని వీటిలో 4919 క్రిమినల్ కేసులు,162 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు వీటిలో సుమారుగా 11 కోట్లు పరిహారంగా కక్ష దారులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, 155 సివిల్ కేసులను రాజీ చేయడం జరిగిందని, వీటితోపాటుగా 132 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారించబడ్డాయని తెలిపారు. వీటిలో ఏలూరు 1268, భీమవరం 896, చింతలపూడి 184,జంగారెడ్డి గూడెం 371, కొవ్వూరు 300, నర్సాపురం 292 పాలకొల్లు 176, తాడే పల్లి గూడెం 495, తణుకు 743 నిడదవోలు 465,భీవ ండోలు 46 కేసులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరిం చామని తెలిపారు. అందరికీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసే వాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ .సి) ఎం.సునీల్ కుమార్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ -కం-సీనియర్ సివిల్ జడ్జికె.రత్నప్రసాద్కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు



**ఇరగవరం మేజర్‌న్యూస్ :** హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఇరగవరం సబ్ ఇన్ స్పెక్టర్ జానాసతీష్ హెచ్చరించారు. ప్రస్తుతం 90శాతం వాహనదారులు హెల్మెట్‌లేకుండా వాహనాలు నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నివిధాలుగా అవగాహన కల్పించినా, జరిమానాలు విధించినా ఎటువంటి మార్పు లేదని దీనిపై కఠినంగా వ్యవహారిస్తామని తెలిపారు.

ముఖ్యంగా మహిళలు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. 19సంవత్సరములు దాటని యువతి యువకులు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. ఇటీవలకాలంలో జరిగిన వాహన ప్రమాదాలలో గాయపడిన వారిలో అందరూ హెల్మెట్ లేకుండా ఉండటం వలన ప్రాణాపాయస్థితిలో ఉన్నారన్నారు. ఇటువంటి ప్రమాదాలు ఎన్ని జరిగినా ప్రజల్లో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని హెల్మెట్ తప్పనిసరి చేస్తూ ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తామన్నారు. తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు అందరూ సహకరించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్




నర్సాపురం,మేజర్ న్యూస్ : పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ 5 లక్షలు ఇచ్చి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ అన్నారు. జిల్లాలో ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, కాలనీలలో మౌలిక సదుపాయాలు వంటి సమస్యలు పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం నరసాపురం పట్టణం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో 2019–2024 సంవత్సరాలలో 649 లేఅవుట్ లో 1,532 ఎకరాల భూమిని ఇంటి స్థలాల కోసం సేకరించారన్నారు. 64,315 మందికి పట్టాలు ఇచ్చారని, అయితే ఆ భూమిని పూడిక అవ్వనివి చాలా ఎకరాలు ఉన్నాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సైకిల్ యాత్ర 500కిలోమీటర్లు మేర 20మండలాలు, 6పట్టణాలు మీదుగా వెళ్తుందని, ఈ యాత్రలో వచ్చే ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 17వ తారీఖున జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ నరసాపురం పట్టణంలో ఉన్న ఇల్లు స్థలాలు లేని లబ్ధిదారులకు మంగళగుంటపాలెంలో స్థల సేకరణ చేశారు గాని పూర్తిస్థాయిలో పూడిక చేసి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం 10 ఎకరాల స్థలంలో ఇల్లు నిర్మించుకొని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న లబ్దిదారులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు కరెంటు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణం లేఅవుట్లో సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జెక్కంశెట్టి సత్యనారాయణ,కారుమంచి క్రాంతిబాబు, మామిడి శెట్టి రామాంజనేయులు, గొర్ల రామకృష్ణ, శేషపు ఆశ్రియ, ఇంజేటి శ్రీనివాసు,పట్టణ కమిటీ సభ్యులు మంచినీలకంఠం, నోములకొండ, కోడి లక్ష్మను,మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు, గుత్తుల శ్రీరామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మే నెల నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలు

– రూ.11.62 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మే నెల నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11.62 లక్షల చెక్కులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శాంతినగర్లోని తన కార్యాలయంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని ఎంపీ ఆరోపించారు.వైఎస్ఆర్సిపి పాలనలో మిగిల్చిన గాయాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని ఎంపీ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మద్దిపాటి



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయనిధి సంజీవని ఒంటిదని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు తిమ్మాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారంఉదయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, నాదెండ్ల వెంకటేశ్వరరావు, వేణు, ఆచంట సత్యనారాయణ, సోమేశ్వరరావు, పాకలపాటి మధు, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత విద్యా అన్న దానానికి రూ.1లక్ష విరాళం




ద్వారక తిరుమల, మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి కాకినాడ నగరానికి చెందిన ఎం మేఘన కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి శాశ్వత నిత్య అన్న దాన పథకానికి రూ.1 లక్ష విరాళాన్ని అందించారు. దాతకు ఆలయ సూపర్డెంట్ హైగ్రీవాచార్యులు బాండ్ పత్రాలు స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## కో కో గింజలు చోరీపై కేసు నమోదు

టి.నరసాపురం,మేజర్ న్యూస్ : కో కో గింజలు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం గూడెంకి చెందిన గోరింట రామ వర్మకు టి నరసాపురం మండలంలోని సింగరాయ పాలెంలో పామాయిల్ కో కో తోట వుంది. ఆయన ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 3గంటల సమయంలో 35వేల రూపాయలు విలువ చేసే 175కేజీలు కో కో గింజలు ఆరబెట్టిన తరువాత గుట్టగా పోసి ఇంటికి వెళ్ళి 8వ తేదీ ఉదయం 7.30 గంటలకు వచ్చారు. అక్కడ పరిశీలించగా కో కో గింజలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మురళీకృష్ణ




నర్సాపురం,మేజర్ న్యూస్: వైయస్సార్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాళన కార్యక్రమం చేపట్టింది. అంకిత భావం, క్రమ శిక్షణ, విధేయత కలిగిన వ్యక్తులనుపార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులుగా నియమిస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల వరకు వైసీపీ మండల అధ్యక్షులు గా పనిచేసిన వైయస్ పాలెం పంచాయితీకి చెందిన దొంగ మురళి కృష్ణను బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీ ఆదేశాలు అనుసరించి అంకితభావంతో పని చేయటం తో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేయవలసిందిగా ఆదేశిస్తూ ఈ పదవిని కట్టబెట్టినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

పార్టీ పైన వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన ఎంతో విధేయతతో ఉండే మురళీకృష్ణకు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి రావడం ఆ పార్టీలోని అనేకమంది ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన సూర్యప్రతినిధులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన పదవికి నూరు శాతం న్యాయం చేస్తానని అన్నారు.ఈపదవ రావటానికి సహకారం అందించిన జిల్లా వైసీపీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజుకు మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు ఉద్యోగకల్పనే ప్రభుత్వ ధ్యేయం





– ప్రతి ఏడాది జాబ్ మేళా : విప్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : మన ప్రాంతం నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లిగూడెం మండలం పెద్దతాడేపల్లి లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ యువతకు ఉద్యోగం కల్పిస్తే ఆ కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. కుటుంబం అందరూ చదువుకుంటే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడమే ధ్యేయమన్నారు.జాబ్ మేళాలో ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహం చెందవద్దని, మరలాఉద్యోగమేళ నిర్వహిస్తామ న్నారు. జాబ్మేళా ఏర్పాటు చేయడంలో జనసేన ఐటీవింగ్ను అభినందించారు.లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ గత నెలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిందన్నారు. జనసేన తాడేపల్లిగూడెం ఐటీ విభాగం సభ్యులు అడబాల షణ్ముఖ్, అడబాల రామారావు, గుండుమోగుల వెంకట్, గుండుమోగుల మణికంఠ, రావాడ దుర్గారావు, గనిరాజు శంకర్, ములగాల ఫణి, ములగాల గౌతమ్,బండి కృష్ణ, ఎంతగానో శ్రమించి కంపెనీలలో తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇకపై ప్రతి ఏడాది జాబ్ మేళా ఏర్పాటు చేస్తామన్నారు. జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన వెజ్జు శ్రీనివాస్,ఉపాధ్యాయ సిబ్బంది, ఓల్డ్వింగ్ వాలంటీర్స్కు,ఈ కార్యక్రమానికి సహకరించినటు వంటి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొలిశెట్టి దేవి ప్రియ, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, జనసేన ఐటీ వింగ్ ప్రతినిధులు జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, జనసేన ఐటీ వింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరులకు సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం







– ఇబ్బందుల్లో ఉన్నవారిని సేవా దృక్పథంతో ఆదుకోవాలి : జిల్లా కలెక్టర్

ఆకివీడు,మేజర్ న్యూస్ : వందే ముకుంద ఆర్.సి మీట్ నేతృత్వంలో ఆకివీడు లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన సేవా మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద వర్గాల వారికి ఉపాధి నిమిత్తం రూ.6 లక్షలు విలువ చేసే 30కుట్టుమిషన్లు,చిరు వ్యాపారస్తులకు 50 గొడుగులు, 10 ట్రై సైకిల్లు, 2 వైండింగ్ మిషన్లు, గ్రైండర్లు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు. నా చిన్నతనం నుండి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను చాలా దగ్గర ఉండి చూడటం జరిగిందన్నారు. మా నాన్నగారు లయన్స్ క్లబ్ సభ్యులని, లైన్స్ క్లబ్ అన్నా,గౌరవ సభ్యులు అయినా అంటే తనకెంతో గౌరవం అని అన్నారు. రంజాన్ మాసం జరుగుచున్న సందర్భంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మనం బాధలో ఉన్నప్పుడు ఒక పేదవానికి ఆకలిని తీరిస్తే మన మనసు సంతోషం పడుతుందని ఇస్లాంలో వినడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమమునకు అనేకమంది వారి సమస్యలు పరిష్కారానికి వస్తూ ఉంటారు, ఈ సందర్భంలో ఒక దివ్యాంగ విద్యార్థి కాలేజీకి వెళ్లి చదువుకోవటానికి ఇబ్బందిగా ఉంది, కాలేజీకి వెళ్లడానికి బైకు కావాలని కోరగా ప్రభుత్వ పరిధిలో సాధ్యం కాదని లయన్స్ క్లబ్ కృష్ణరాజు తెలపగా వెంటనే స్పందించి బైకు ఏర్పాటు చేసి దివ్యాంగ విద్యార్థికి ఇవ్వడం జరిగిందని అన్నారు. బైకు అందుకున్న ఆ విద్యార్థి ముఖంలో చెప్పలేని ఆనందమును చూడటం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా జిల్లాలోని లయన్స్ క్లబ్ మహిళ అధ్యక్షులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎం జెఎఫ్ లయన్ రీజియన్ చైర్ పర్సన్ జి.కృష్ణమూర్తి, కనకదుర్గ దంపతులు, స్క్వాడ్రన్ లీడర్ జయసింహ,జిల్లా డిస్టిక్ గవర్నర్ కాకరాల వేణుబాబు, డిస్టిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ వివిఎస్ పాపారావు నాయుడు, సెకండ్ వైస్ గవర్నర్ బిసుబ్బారావు,సభ్యులు ఈ సత్య నారాయణ, డా.ఎంవి ఎస్ రాజు,సిహెచ్ కృష్ణంరాజు,వబిలి శెట్టి కనకరాజు, ఆర్‌విఎస్ సూర్యనారాయణ రాజు,జి.ఈశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పి4,వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేలు వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**ఆకివీడు, మేజర్ న్యూస్:** ఆకివీడు మెయిన్ సెంటర్ వద్ద సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది కలిసి నిర్వహిస్తున్న పి4సర్వేను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారి పేదరిక నిర్మూనకు నిర్వహించే పి–4 సర్వే గ్రామాల్లో చదువుకున్న యువతీ యువకులకు గ్రామాల్లోనే ఉండి వర్క్ ఫ్రం హెూం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయం సిబ్బందికి సూచనలు చేశారు. పి–4 సర్వే చేసేటప్పుడు శ్రద్ధ పెట్టి చెయ్యాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అన్నారు.

రోజు తాను ఫీల్డ్‌కి వచ్చి తనిఖీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్, తహశీల్దార్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎండిఓ సుహాసిని, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం బీసీల పక్షపాతి

– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీల పక్షపాతిఅని,బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈనెల 18,19 తేదీల్లో ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అనుబంధ బీసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగే ఆల్ ఇండియా బిసి మహిళా సెమినార్ గోడ పత్రికలను ఎంపీ మహేష్ కుమార్ శాంతినగర్‌లోని తన కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు కేటాయించిన 33 శాతం రిజర్వేషన్ లో బీసీ మహిళలకి 50 శాతం సబ్ కోటా కేటాయించాలనే విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎంపీ తెలిపారు. బీసీ మహిళల రిజర్వేషన్ సబ్ కోటాకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించేలా తన వంతు సహకారం అందిస్తానని బీసీ సంక్షేమ సంఘం నాయకులకు ఎంపీ హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళలకి సబ్‌కోటారిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తానని, జాప్యం లేకుండా చేయకుండా సబ్‌కోటాబిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టా లని గట్టిగా తన గళం వినిపిస్తానని ఎంపీ తెలిపారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. బిసి మహిళలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి సబ్ కోటా ఉపకరిస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గానరేష్ యాదవ్, బీసీ మహిళ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీమవరపు హేమ, యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ రంగు విక్రమ్ నాగు, ఏలూరు ,ఎన్టీఆర్ జిల్లాల అధ్యక్షులు భీమవరపు సురేష్, పోతిన వరప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి తరలిన యాదవులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమావేశానికి పోలవరం నియోజకవర్గంలో నుంచి యాదవులు తరలి వెళ్లారు. ఈ సమావేశంలో యాదవులు సంక్షేమం అభివృద్ధికి సంబంధించి చర్చించినట్లు పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పేర్కొన్నారు. యాదవులంతా ఐక్యంగా ఉండాలని వారి సమస్యలను ఐక్యంగా తీర్చుకుందాం అంటూ సమావేశంలో ప్రకటించినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో యాదవులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలవరం నియోజవర్గం నుంచి ఏడు మండలాల ముఖ్య నాయకులు యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పేరుబోయిన దామోదరం, శీలం వెంకటేశ్వరావు, చెన్నారావు, కరేటి అప్పారావు, జమ్మూ కృష్ణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సరిత కుటుంబానికి ఎమ్మెల్యే మద్దిపాటి పరామర్శ



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఎంపీటీసీ కొయ్యలమూడి వెంకట సరిత అత్తయ్య,శతాధిక వృద్ధురాలు కొయ్యలమూడి వెంకమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరస్వామి చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు,నాదెళ్ళ వెంకటేశ్వరరావు,నాదెళ్ల వేణు ఆచంట సత్యనారాయణ, కానుమిల్లి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్ల నిర్మాణంతో గిరిజన గ్రామాల అభివృద్ధికి బాటలు

– శాసనసభ్యులు బాలరాజుకు
కృతజ్ఞతలు తెలుపుతున్న గిరిజనులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలకు రహదారులు ఉంటే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అనే మాటకు విలువనిచ్చి 50 ఏళ్లలో చేయని అభివృద్ధి చేస్తూ గిరిజన గ్రామాలకు తారు రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణలు పూర్తి చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు నియోజకవర్గంలోని గిరిజనలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మండలంలోని ఇటీవల పూచికపాడు గ్రామం నుంచి కామయ్యపాలెం వరకు. బర్రింకలపాడు జంక్షన్ నుండి దర్భ గూడెం వరకు. రౌతు గూడెం గ్రామం నుంచి తాడువాయి వరకు ఉన్న గిరిజన గ్రామాలను తారు రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణం పూర్తిచేసి దమ్మున్న ఎమ్మెల్యేగా గిరిజనలు పిలుచుకునే శాసనసభ్యులుగా బాలరాజు నిలిచారని పలువురు గిరిజనలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కోట్ల రూపాయలు వెచ్చించి గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్న శాసనసభ్యులు బాలరాజు కృషని మరువలేమని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొంటున్నారు. శాసనసభ్యులు నిర్మిస్తున్న రహదారుల వలన తమ గ్రామాలకు వ్యాపారస్తులు వస్తూ తమ అభివృద్ధికి పరోక్షంగా ప్రత్యక్షంగా కృషి చేస్తున్నారని పేర్కొంటున్నారు.

# 'చింతలపూడి ఎత్తిపోతల' కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం





**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. దెందులూరు మండలం కాట్లంపూడిలో దీపక్ నెక్స్ జెన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు, జాలిపూడిలో నిర్మించిన రజక సంఘం ఫంక్షన్ హాల్, బాబు ఖాన్ గూడెంలో నిర్మించిన ఆలయ ప్రహరీ గోడ, తిమ్మారావు గూడెంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సకాలంలో పర్యావరణ అనుమతులు తీసుకోకపోవడంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిచాయని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న కేసులో క్లియరెన్స్ తీసుకొని, అనుమతులు వచ్చిన వెంటనే చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. మాదేపల్లి కాలువ ద్వారా దెందులూరు మండలంలోని 6 గ్రాముల ప్రజలకు సాగు, తాగునీరు సరఫరా చేయడానికి రూ.78 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి అంచనాల నివేదిక పంపినట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సామాజిక సేవలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్న దీపక్ నెక్స్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంను ఎంపీ మహేష్ కుమార్ అభినందించారు. ఆయనకు ఎమ్మెల్యే ప్రభాకర్ తో కలసి శాలువలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా నేతగా యర్రంశెట్టి చిన్ని



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులుగా నూజివీడుకు చెందిన యర్రంశెట్టి చిన్ని నియమితులైయ్యారు. ఆదివారం నూజవీడులో జరిగిన అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో నవ్యాంధ్ర అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ సుభానీ ఈ నియమకాన్ని ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సుభానీ మాట్లాడుతూ సంఘం బలపడితేనే హక్కుల సాధనకు అవకాశం ఉంటుందన్నారు. పని ఉంటేనే పూట గడవని పరిస్థితిలో మెకానిక్ లు వున్నారని, వారికి ఆర్థిక, శారీరక ఇబ్బందులు ఏర్పడితే అసోసియేషన్ అండగా నిలబడుతుందన్నారు. ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేసుకున్న సీనియర్ మెకానిక్ బసవయ్య, ప్రమాదానికి గురైన సుబ్బారాయుడులకు అసోసియేషన్ తరపున 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ సమావేశంలో అతిధులను నూజివీడు అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పుల శౌరి, 20 మండలాల అధ్యక్షులు షేక్ సర్ధార్, రాష్ట్ర సభ్యులు పర్వతనేని శ్రీనివాసరావు, హెూండా శ్రీను,షేక్ జానీ, నూజివీడు అసోసియేషన్ నాయకులు బి.కన్నయ్య, రామిశెట్టి రాజేష్‌తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఎం రాజశేఖర్ సభను నిర్వహించారు. నిజనిర్ధారణ కమిటీ : అసోసియేషన్ అనుబంధ విభాగమైన నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా షేక్ సుభానీ, పి.కిషోర్, త్రిమూర్తులను నియమించారు.

# శరవేగంగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్మాణ పనులు

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:**టి.నరసాపురంమండలంలోని బొర్రంపాలెం లో శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ పునః నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరడంతో స్థానిక భక్తులు ఆలయ పునః నిర్మాణానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఆదివారం గడప ముహూర్తం సందర్భంగా భక్తులు కొబ్బరి కాయలు కొట్టి కార్యక్రమం పూర్తి చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ప్రతి మంగళవారం ఆలయం వద్ద అన్నసమారాధన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,స్థానికులు మధు,అప్పన పుల్లారావు,శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## టి.నర్సాపురం మండలంలో

# రూ.5 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నరసాపురం మండలంలో 5కోట్ల42లక్షల రూపాయల వ్యయంతో సుమారు 10 కిలోమీటర్లు సిమెంట్ రోడ్డు 38 వర్క్‌లకు గాను ఇప్పటికి 33 వర్కులు పూర్తి చేశామని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారిణి డి. సంపత కుమారి తెలిపారు. ఆదివారం ఆమె 'సూర్య' ప్రతినిధితో మాట్లాడుతూ మిగిలిన పనులు 10 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు నాణ్యతలో లోపం లేకుండా తనిఖీ నిర్వహిస్తూ సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తెడ్లం లో 20 లక్షలు, రాజపోతేపల్లి 20 లక్షలు,జగ్గవరం 25 లక్షలు, బంధంచర్ల 3 లక్షలు,టి నరసాపురం 70 లక్షలు, మర్రిగూడెం 45లక్షలు, మక్కినవారి గూడెం 60 లక్షలు, బండి వారి గూడెం 30 లక్షలు, అప్పలరాజు గూడెం 20 లక్షలు, వల్లంపట్ల 30 లక్షలు, బొర్రంపాలెం 40 లక్షలు, తిరుమల దేవి పేట 67 లక్షలు, అల్లం చర్ల 45 లక్షలు, వెలగపాడు 42 లక్షలు, ఏపుగుంట 30 లక్షలు రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆమె వివరించారు. అందులో టి.నర్సాపురం, రాజ పోతేపల్లి, ఏపుగుంట గ్రామాల్లో పనులు పది రోజుల్లో పూర్తి చేస్తామని, మిగిలిన గ్రామాల్లో ఇప్పటికే 90 శాతం పూర్తి చేశామని సంపత కుమారి తెలిపారు.



## డిఎస్సీ అభ్యర్దులకు రూ.8లక్షలు విలువ గల ఉచిత స్టడీ మెటీరియల్

**– అందజేసిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ , మంత్రి నిమ్మల**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** 700 మంది డిఎస్సీ అభ్యర్దులకు రూ.8లక్షలు విలువ గల ఉచిత స్టడీ మెటీరియల్ అందజేసిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ , మంత్రి నిమ్మల రామానాయుడు అందజేసారు. దేశంలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. మెగా డీఎస్సీ ద్వారా నియమకాలు జరుపుతామని నిరుద్యోగ యువతీ యువకులను దగా,మోసం చేసిన జగన్ అని మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. టీచర్ల బదిలీల్లో ఎవరి వద్దకూ పైరవీలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,రాష్ట్ర చరిత్రలో మొదటిసారి టీచర్స్ సీనియారిటీ లిస్టు ప్రకటించబోతున్నాము. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.వన్ క్లాస్, వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య, బలోపేతమయ్యేలా మంత్రి లోకేష్ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు.చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, అమలుపట్ల సంతృప్తి చెందడం వల్లనే పట్టభద్రులు కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టారు.

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం : ప్రభుత్వ విప్ నాయకర్



నర్సాపురం,మేజర్ న్యూస్ : మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో, వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు, ప్రభుత్వం అందించే డీజిల్ పై సబ్సిడీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా విప్ నాయకర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధికి అన్నివిధాల సహకరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మత్స్యకారుల జీవన స్థితిగతులను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వం సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు డీజిల్ పై అందిస్తున్న రాయితీని వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, ప.గో. జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు జనసేన,టిడిపి, బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ గరిమెళ్ళ మృతికి సంతాపం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** బ్రహ్మశ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతి తీవ్ర విచారకరమని పలువురు పేర్కొన్నారు. ఆయన తిరుపతిలో ఆదివారం శివైక్యం చెందారు. గరిమెళ్ళ గొప్ప సంగీత విధ్వాంసుడని, అన్నమయ్య సంకీర్తనలను స్వరపరిచి ప్రజా బాహుళ్యంలోకి తీసుకొని వెళ్ళిన సంగీతజ్ఞనుడు అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని శ్రీ గారపాటి గరికపాటి ఆర్ట్స్ థియేటర్ అధినేత కాళిదాసు, సినీ విజ్ఞాన వి.శారద ఎస్.వి.రామారావు, గురుశర్మ, సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పుల్లాబొట్ల పురుషోత్తమరావు గరిమెళ్ళ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.